## ముఖ్యమంత్రి మాటలు నీటి మూటలుగానే ఉన్నాయి...

### టీ టీ డి పి జాతీయ ప్రధాన కార్యదర్శి జె. దశరథ్

**తెలంగాణ వీణ 4 / బోడుప్పల్**

నిన్న దేశరాజనిలో జరిగిన బీసీల సదస్సులో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పాల్గొండాని తెలుగుదేశం పార్టీ స్వాగతీస్తున్నదని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ అభినందించారు ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కీ జె దశరథ్ ముఖ్యమంత్రి మాటలకు అనేక రకాల అర్థాలు ఉంటాయని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు ముఖ్యంగా మొన్న అధికారంలోకి వచ్చిన ఆపుడు ఇదే ముఖ్యమంత్రి బీసీల పాట్లు ఎంత వివక్షతో ఉన్నారణడానికి మంత్రి వర్గాలోనే తేట తెల్లమైందని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు మంత్రివర్గంలో వారికి ఇచ్చిన ప్రాధాన్యత కేవలం రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి బీసీల ఓట్లు కోసమే అనేవిధంగా నిన్నటి బీసీల సదస్సులో ఆయన మాట్లాడిన విధానం చూస్తే అనిపించిందని దశరథ్ పేర్కొన్నారు మీ మంత్రి వర్గంలో కేవలం మీరూ బీసీలకు రెండే రెండు సీట్లను కేటాయించి నవిషయం ముఖ్యమంత్రి మరిచారా అట్లాగే రేపు మంత్రి వర్గంలో కనీసం వారి జనాభా ప్రాతి పళంగా వారికి 4.నుండి 5.సీట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వాలని ఈసందర్భంగా ఆయన స్పష్టం వ్యక్తం చేశారు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి గా నరచంద్రబాబునాయుడు తమ క్యాబినెట్ లోకి అరడజను మంది ఏం ల్ ఏ ల్ లను తమ మంత్రి వర్గంలోకి తీసుకుని వారిలో సమర్థులకు క్యాబినెట్ హోదా ఇవ్వడం జరిగింది. అని ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి జె. దశరథ్ గుర్తు చేశారు. అనేక బి సి సంఘాల వారిని కలుపుకుని పాలనా సాగించేవారని అలాగే అర్హులు అయిన వారికి కార్పొరేషన్ పదవులు ఇచ్చేవారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలుగానే ఉన్నాయని అయన అన్నారు.



## నగరం లో బారివర్షం.. రోడ్లన్నీ జలమయం..

**తెలంగాణ వీణ 4 / బోడుప్పల్**

గత కొన్ని రోజులనుండి ఎండలతో వేడికి సతమతం అవుతున్న నగర వాసులు గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ప్రజలు ఉక్క పోతనుండి ఒకే సారి చల్లటి వాతావరణానికి మారడం తో ప్రజలు ఆహ్లాదమైన అనుభూతి నీ పొందారు. గురువారం కురిసిన భారీ వర్షానికి రోడ్లు జలమయం అయిన్నాయి. అంబర్పేట్ ప్రేంనగర్ లోని రోడ్లన్నీ నీటి తో జలమైన్నాయి. మోకాలి లోతు వరకు నీరు చేరడం తో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు






## ఈ నెల 5 నుండి శ్రీరామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 3 :**



అలియాబాద్ శ్రీరామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలని ఆలయ ప్రధానర్చకులు పారునంది రఘపతి శర్మ, పారునంది రామ్మోహన్ శర్మ లు అన్నారు. ఈ నెల 5 నుండి 12వ తేది వరకు శామీర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామంలోని శ్రీ రామచంద్ర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. 5వ తేదిన గణపతి పూజ, స్వస్తివచనము, భేరిపూజ, 6న శ్రీరామ చంద్రస్వామి అభిషేకము, ఎదుర్కోలు, సీతారాముల కళ్యాణం, 10న నాకబలి, 12న తెల్లవారు జామున స్వామివారి రథోత్సవం, జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామి వారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని నిర్వహాకులు కోరారు.



## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 3**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శామీర్‌పేటలోని రేషన్ షాప్‌ను గురువారం ఆకస్మీకంగా సందర్శించి తనిఖీలు చేశారు. శామీర్‌పేట రేషన్ షాప్ పరిధిలో ఎంత మంది లబ్ధిదారులున్నారు. రేషన్ సరుకులు సరఫరా ఎంత అవుతుంది, క్రమం తప్పకుండా నెలవారిగా ఎంత మంది లబ్ధిదారులు రేషన్ సరుకులు తీసుకుంటున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. సరుకుల వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా వివరాలను రేషన్ డీలర్ ఓంప్రకాష్ ని అడిగి తెలుసుకున్నారు. బియ్యం పంపిణీ నిర్వహిస్తున్న ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, స్కానర్ రశీదులను, తూకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి రేషన్ కార్డుదారు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోని లబ్ధిపొందాలని సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సన్నబియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని డీలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సివిల్ సప్లయ్ అధికారిని సుగుణబాయి, డిప్యూడి తాసీల్దార్ సంయుక్త, ఆర్ఐ రాఘవ, సృతి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ లో.** ...మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి అత్వెల్లిలో రేషన్ దుకాణంలో గురువారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ నీ తనిఖీ చేశారు. రుకుల వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా అని వివరాలను రేషన్ డీలర్ ని అడిగి తెలుసుకుని ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, స్కానర్ రశీదులను, తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఇంచార్జి సునీల్ కుమార్, అధికారులు, రేషన్ షాప్ డీలర్, సిబ్బంది పాల్గొన్నారు.





### మేడ్చల్ కలెక్టరేట్ కు

# బాంబు బెదిరింపు

- అప్రమత్తమైన పోలీస్ శాఖ
- బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీ
- భయందోళనలో ఉదోగులు, ప్రజలు
- ఫెక్ మెయిల్ అంటున్న పోలీసులు


**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 3 :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు ఇవాళ బాంబు బెదిరింపు వచ్చింది. జిల్లా కలెక్టర్ గౌతం మెయిల్ కు ఈ మెయిల్ వచ్చినట్టు తెలిసింది. మధ్యాహ్నం 3:30 గంటలకు కలెక్టరేట్ ను బాంబులు పెట్టి లేపేయడంతో పాటు కలెక్టర్ ను కూడా చంపేస్తామని మెయిల్ లో మెన్షన్ చేసినట్టు సమాచారం. ఈ విషయం బయటికి పొక్కడంతో కలెక్టరేట్ సిబ్బంది ఉలిక్కి పడ్డారు. గుంపులు గుంపులుగా చేరి చర్చించుకోవడం విశేషం. విషయం తెలుసుకున్న పోలీసులు కూడా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ను కలిసివెళ్లారు. దీనిపైన జిల్లా కలెక్టర్ గౌతం కలెక్టరేట్ లో ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టి చర్చించారు. కాగాఈ బెదిరింపు కరీంనగర్ జిల్లా నుంచి లక్ష్మణ్ రావు అనే వ్యక్తి నుంచి వచ్చినట్టు అధికార వర్గాల సమాచారం. మాజీ



మావోయిస్టు అయినట్టు మెయిల్ లో వచ్చిన సమాచారం బట్టి తెలుస్తోంది. అంతేకాకుండా, మెయిల్ చివరన ముస్లిం నినాదం కూడా పెట్టినట్టు అధికార వర్గాల నుంచి తెలిసిన సమాచారం.

**పేక్ మెయిల్ ఏసీపీ రాములు :**



మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ కార్యాలయం గురువారం మధ్యాహ్నం వచ్చిన బాంబ్ బెదిరింపు మెయిల్ ఫేక్ అని పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం నుంచి వచ్చిన సమాచారం మేరకు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ కలెక్టరేట్ కార్యాలయం మొత్తం తనిఖీలు నిర్వహించామని ఎలాంటి బాంబు లభించలేదని ఏసిపి చెప్పారు. అంతేకాకుండా ఎక్కడి నుంచి మెయిల్ వచ్చిందో వాటిపై దర్యాప్తు చేపట్టినట్లు ఏసిపి చెప్పారు. దీంతో కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు.

## అంత్యక్రియలకు స్ఫూర్తి అసోసియేషన్ ఆర్థిక సాయం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 3 :**

మజీద్ పూర్ గ్రామానికి చెందిన తుంకి రామస్వామి సతీమణి తుంకి బాలమ్మ (99). గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి సమయం అందాజా 9:30 గంటలకు ఆర్ వి ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించింది. విషయం తెలుసుకున్న స్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు భాదిత కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో తుంకి వెంకటేష్(ఆర్టీసీ), జీడిమెట్ల మల్లేష్, తుంకి వెంకటేష్, తుంకి మల్లేష్(పోలీస్), అంతాయిపల్లి నాగేష్, అన్నగాళ్ళ మహిపాల్ మామ, తుంకి బాబు, తుంకి కుమారస్వామి, తుంకి కుమార్, ఉద్దామర్రి వెంకటేష్, అంతాయిపల్లి నర్సింగరావు, గుడ్ల బాబు, వి సాయికుమార్, తుంకి గిరి తదితరులు పాల్గొన్నారు..



## పెండింగ్ జీతాలు ఇవ్వాలని పంచాయతీ కార్మికుల సమ్మె

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 3 :**

గత 4 నెలలుగా తమకు జీతాలు ఇవ్వడం లేదని తమకు పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అలియాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ సిబ్బంది గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది పలువురు మాట్లాడుతూ వెట్టి చాకిరి చేయించుకుంటున్న తమకు గత 4 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. గ్రామాల పరిశుభ్రతకు తమతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న మమ్ములను ఆదుకునే వారే లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వకుండా ఉంటే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. తమకు రావాల్సిన 4 నెలల జీతాలు ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ధర్నా నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందికి స్థానిక మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు లింగం, నాయకులు జగదీష్ గౌడ్, వెంకటేష్ లు మద్దతు తెలిపారు. ధర్నా చేసిన వారిలో కారోబార్ లు నరోత్తం రెడ్డి, సుధాకర్, కార్మికులు సత్తయ్య, ముత్యాలు, కృష్ణ తదితరులు ఉన్నారు...



## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

**హైదరాబాద్,ఏప్రిల్3(తెలంగాణ వీణ):**

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

